## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 233 మంగళవారం, మార్చి 25, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు



ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

::: జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్






## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

### సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి24 : అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు,


(మిగతా 2వ పేజీలో)




## డ్రిల్లింగ్ & బ్లాస్టింగ్

### ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలు
### సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి24 : ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు


(మిగతా 2వ పేజీలో)





## ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

### పేదలకు అండగా నిలవడమే లక్ష్యం
### పి4పై చంద్రబాబు సమీక్ష

అమరావతి,మార్చి24 : ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అని అన్నారు. సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చని కోరారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో


(మిగతా 2వ పేజీలో)

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

### పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్,మార్చి24 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే


(మిగతా 2వ పేజీలో)


## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా?

### అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు






## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు


హైదరాబాద్,మార్చి24 : హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పొలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# వాళ్లకు భారం– వీళ్లకు బేరం

## భూ కబ్జాలతో సతమతమవుతున్న రెవెన్యూ శాఖ?
## సివిల్ పంచాయతీలని సంపదగా మార్చుకుంటున్న పోలీస్ శాఖ?

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 24 జన సముద్రం న్యూస్**





రైల్వే కోడూరు నియోజకవర్గంలో భూ ఆక్రమణలు, కబ్జాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. వీటిని అరికట్టి, ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవిన్యూ అధికారులకు తలప్రాణం తోక వచ్చేంత భారంగా మారినట్లు తెలుస్తుంది. ఈ శాఖ అధికార పరిస్థితులు ఇలా ఉంటే పోలీస్ శాఖకు సివిల్ సమస్యలు సంపద సంబరాలుగా మారినట్లు ఉన్నాయి..?? భూ వివాదాలకు సంబంధించిన సివిల్ కేసులను రెవిన్యూ శాఖ అధికారులు పరిష్కరించలేక తల పట్టుకుంటుంటే వాటిని అత్యంత సులువుగా మారుస్తామని సమస్యలు పరిష్కరిస్తామని వివాదాల్లో చిక్కుకున్న బాధ్యతలను ఆశ్రయించి పోలీసులు సమస్య పరిష్కారానికి మంచి బేరాలే పెడుతున్నట్లు తెలుస్తుంది, పోలీసుల ద్వారా సమస్యల పరిష్కారం దేవుడెరుగు గాని గ్రామాలలో ప్రజల మధ్య చిచులు లేపి అక్రమ సంపాదనకు కోడూరు పోలీసులు పోటాపోటీలుగా అక్రమ సంపాదన సంపాదిస్తున్నారని ఆరోపణలు నిండుగా విన్పిస్తున్నాయి... నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్లో గ్రామాల్లో గతంలో పంచాయతీ సావిడిల్లా పోలీస్ స్టేషన్లు పంచాయతీలతో కలకలాడుతున్నాయి...?? ప్రతిరోజు పోలీస్ స్టేషన్లో ఈ పంచాయతీలు చూస్తుంటే రోజువారి స్టేషన్లకు వచ్చే అక్రమ సంపాదనలు వెలకట్టలేని పరిస్థితులు లోనే ఉన్నట్లు తెలుస్తుంది..? సివిల్ కేసులు పట్ల జోక్యం వద్దని ఆటు రెవెన్యూ అధికారులు మరి కొంతమంది ప్రజాప్రతినిధులు న్యాయవాదులు కూడా ప్రశ్నించిన సంఘటనలు ఉన్నట్లు తెలుస్తుంది, అయితే దానికి పోలీసులు సమాధానం మరీ వ్యంగ్యంగా సివిల్ కేసులు జోక్యం చేసుకోపోతే పోలీసుల ఆదాయానికి గండి పడడమే కాకుండా మూగోడు అమ్మ అన్నట్లుగా ఉంటుందని పోలీసుల సమాధానం ఇస్తున్నట్లు కూడా తెలుస్తుంది వీరు చేసే మితిమీరిన అక్రమ సివిల్ పంచాయతీలతో ప్రతిరోజు గ్రామాలు మొదలుకొని జిల్లా కేంద్రాల వరకు వివాదాల పంచాయతీలే తలెత్తుతున్నాయి.. కొన్ని ప్రాంతాలలో రెవిన్యూ సమస్యలను అరకొరా సంబంధిత ప్రాంతాల రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించినప్పటికీ వారికి సహరించి పని చేయాల్సిన పోలీసులు, రెవెన్యూ మెజిస్ట్రేట్ ముందు అతివినయముతో ఆంజనేయులు వలే కుప్ప గంతులు వేసి బయటకు రాగానే వివాదాలకు ఆర్జిమ్ పోస్తున్నట్లు తెలుస్తుంది.. దీంతో రెవెన్యూ అధికారులు పోలీసులను అదుపు చేయడం మారడమే కాకుండా వారిని విమర్శించడానికి ధైర్యం లేకనో.. తోటి ఉద్యోగులమని అభిమానము తెలియదు గానీ వారు చేసే తప్పులను ఎదిరించకుండా దొంగకు తేలు కుట్టిన విధంగా వ్యవహరిస్తున్నట్టు పరిస్థితితులు లేకపోలేదు.. ప్రతినిత్యం భూ వివాదాల సమస్యలపై పోలీసులు తెచ్చిపెడుతున్న సిచ్చులపైన జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు ఫిర్యాదులందని రోజే లేదు ఈ పరిస్థితుల్లో వీటిని అరికట్టే అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి చట్టాలు కలిగిన అధికారులను నియమించడం కూడా జరిగినది.. ఇందులో భాగంగానే రాజంపేట డివిజన్లో భూ అక్రమాలు వివాదాలు అధికంగా జరుగుతున్నాయి, గతంలో ఇలాంటి సమస్యల వల్ల ఎన్నో ఘర్షణలు చోటుచేసుకుని మర్డర్లు లాంటి నేరాలు కూడా జరిగిన పరిస్థితులు రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో అనేకం ఉన్నాయి వీటిని అరికట్టేందుకే ఐఏఎస్ అధికారైన సబ్ కలెక్టర్ ను, ఐపీఎస్ అధికారైన అడిషనల్ ఎస్పీ లను నియమించడం జరిగినది.. ఏఎస్పి బాధ్యతలు చేపట్టిన నాడే డివిజన్ లోని పోలీసులు సివిల్ పంచాయతీలకు భూ వివాదాలకు వెళ్లొద్దని ఆ సమస్యలు పరిష్కరించే అందుకు రెవిన్యూ శాఖలు ఉన్నాయి అని లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉండి రెవెన్యూ అధికారులు ఆదేశాలిస్తే అక్కడ పోలీసులు పాత్ర పోషించాల్సిందే తప్ప భూ వివాదాలకు పంచాయతీలు చేయడం సివిల్ వివాదాలలో తల దూర్చడం అన్నది పోలీసులకు తగదని ఆ దిశగా అడుగులు వేయద్దని రోజు రోజుకు గ్రామాలలో శాంతి భద్రత నెలకొల్పి ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి శాంతిని నెలకొల్పాలే తప్ప అక్రమ ఆదాయాల కోసం సంబంధం లేని విషయాలలో జోక్యం చేసుకొని వ్యవహరిస్తే కుక్క చేయాల్సిన పని గాడిద చేసిన చందంగా ఉంటుందని సామెతలతోనే కాకుండా కఠినమైన ఆదేశాలు ఇచ్చి ఎఎస్పి పరిపాలన సాగించాలని సూచించడం జరిగింది. అయితే ఈ ప్రాంతంలోని పోలీసులు గతంలో ఉన్న అలవాటులను అక్రమ అవినీతిలను ఏమాత్రం మార్చుకోలేక ఆవు సేలో మేస్తే దూడ గట్టున మెస్తుందా.. అన్న సందర్భంగా నేటికీ వ్యవహరిస్తూ అనేక సివిల్ సమస్యలను ప్రజల మధ్య వివాదాలు రేపి అధికారులకు తలనొప్పిగా మారుతున్నారన్న నిజానికి రైల్వే కోడూరు నియోజకవర్గం పోలీసులు లే నిదర్శనం వీరి అక్రమాలు అవినీతిని అంతముందించేందుకు రాజంపేట అడిషనల్ ఎస్పీకి ఛాలెంజిగా మారినట్లే తెలుస్తుంది..

# ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా?

## అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి24 : అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో
# తెలంగాణ నేతల భేటీ

### మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

### సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక

న్యూఢిల్లీ,మార్చి 24 : కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷–రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారుజ

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

హైదరాబాద్,మార్చి24 : సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

### ::: జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 24 : భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్‌ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్‌ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ–ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ–ల్లోనూ విసిలను ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగిండచం బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.



# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

### ఎంఎంటీఎస్ ఘటనపై
### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

హైదరాబాద్,మార్చి24 : మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ–ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు–ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.


## డ్రిల్లింగ్ & బ్లాస్టింగ్

కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. సంపన్నులు–పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ–4 విధానాన్ని రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ–4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ



ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## నిరాధారణ ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

- నీలి పత్రిక సాక్షి పై పరువునష్టం దావా వేస్తాం..

- తప్పుడు రాతలు రాయిస్తే తాటతీస్తాం!

- జూలకంటి అక్కిరెడ్డి



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 24తన పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ నీలి పత్రిక సాక్షిలో విష ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.., జగన్మోహన్ రెడ్డి విష పత్రిక సాక్షి లో తాను గ్రానైట్ లారీలను తరలిస్తున్నట్లు నిరాధార వార్తలు రాయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఖండించారు. మాచర్ల నియోజకవర్గానికి సంబంధం లేని ఎక్కడో తీసిన ఫోటోలను, మాచర్లలో జరుగుతున్నట్లు చూపిస్తూ.. తప్పుడు కథనాలు వండివారిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆ విష పత్రిక పై పరువు నష్టం దావా వేసి,, న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం లో పిన్నెల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రానైట్ లారీల దందాలో వందల కోట్లు కొల్లగొట్టిన ఉదంతాలను నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ మరువలేదని గుర్తు చేశారు. వారి చేసిన దందాలపై రేపోమాపో కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశిస్తున్న క్రమంలో ఆ అవినీతి మరకలను తమ పై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో ఇటీవల వైసీపీ నాయకుల అక్రమాలు, అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో డైవర్షన్ రాజకీయాలకు పిన్నెల్లి సోదర్లు తెరతీశారని అక్కిరెడ్డి ఆరోపించారు. ఇప్పటికే చేసిన దందాలు, దౌర్జన్యాలకు అజ్ఞాతంలోకి వెళ్లిన పిన్నెల్లి సోదర్లను ఆ పార్టీ నాయకులతో పాటు ప్రజలు సైతం చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చడానికి తమపై ఇటువంటి తప్పుడు వార్తలు రాయిస్తే తాట తీస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు తమ ఉనికి కోసం ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో కుట్రలు, అలజడులు సృష్టించాలని చూస్తున్నారని, ఇటువంటి నీచ రాజకీయాలు చేయలని చూస్తే.., తరిమికొడతామని ఈ సందర్భంగా అక్కిరెడ్డి హెచ్చరించారు.

## పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణ శివారులోని మారుతి నగర్ లో దారుణ హత్య.



జన సముద్రం న్యూస్ పిడుగురాళ్ల, మార్చి 24.

వివాహేతర సంబంధ నేపథ్యంలో ఆదిలక్ష్మి (30) అనే మహిళ హత్య ఆర్థిక లావాదేవీలు నేపథ్యంలో సహజీవనం చేస్తున్న కొండ అనే వ్యక్తి హత్య చేసి ఉంటాడని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులుహత్య చేసి మృతదేహన్ని క్వారీ గుంతలో వేసిన వైనం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పిడుగురాళ్ల పోలిసులు

## ప్రకృతి రత్న అవార్డు గ్రహీతగా బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 24 :-నేచర్ ప్రొటెక్షన్ %ు% ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రమోషన్ కార్యక్రమంలో ప్రముఖ సేవలు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డికి "ప్రకృతి రత్న" అవార్డు ప్రదానం చేయనున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమం నేడు (మంగళవారం)ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో ఉదయం 9:30 గంటలకు జరుగనుంది.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ రైతు సంఘం నాయకుడు నాగరాజు నిర్వహిస్తున్నారు .ప్రకృతి పరిరక్షణ,సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తూ,సమాజానికి మార్గదర్శకంగా నిలిచిన చింతా శరత్ కుమార్ రెడ్డిని ఈ అవార్డు ద్వారా గౌరవించనున్నారు.ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ శరత్ కుమార్ రెడ్డి సహజ వృక్ష వ్యవసాయం,ప్రకృతి రక్షణపై చేసిన కృషి ఎంతో గొప్పది.ఈ అవార్డు ద్వారా అటువంటి గొప్ప సేవలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు రాజకీయ,సామాజిక ప్రముఖులు హాజరవుతున్నారు.ప్రకృతితో అనుసంధానమైన జీవనశైలి, ఆరోగ్య పరిరక్షణ,సేంద్రియ వ్యవసాయంపై ప్రాముఖ్యతను నొక్కి చెప్పే ఈ సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

### తమిళనాడు లోని రాణిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో

### మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి



జమ్మలమడుగు జన సముద్రం న్యూస్ మార్చి 24

జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన నలుగురు యువకులు రెండు బైక్ లలో మైలవరం మండలం వేపరాల గ్రామం నుండి అరుణచలం పరమేశ్వర దర్శనానికి బైక్ పై ప్రయాణం కొనసాగిస్తుండగా తమిళనాడు ప్రాంతం రాణి కోట పట్టణంలో ఒక బైక్ ను ఎదురుగా వస్తున్న లారీ తగిలి బైక్ లో ఉన్న గంజికుంట విశేషాలు మరియు బడికించల నాగేంద్ర ఇద్దరు యువకులు రోడ్డుపై పడ్డారు వెంటనే అటువైపు వెళుతున్న మరో కారు వారి ఇద్దరిపైనుండి దూసుకెల్లడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వేపరాల గ్రామంలో రెండు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకొన్నాయి. ఈ డెడ్ బాడీలు తమిళనాడులోని రావికోట ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్నవి ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో పంచినామా జరిపి వేపరాల గ్రామానికి చేరవచ్చు.



## పలురకాల విత్తనాల తో భూమిని సారవంతం చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 24 లక్కిరెడ్డిపల్లి మండలంలో లక్కిరెడ్డిపల్లి యూనిట్ రెడ్డివారిపల్లి గ్రామంలో గోవర్ధన్ రెడ్డి అనే రైతు 1.00 ఎకరంలో వరి నాటడానికి ముందు పి,ఎం,డి,స్ విత్తనాల కిట్లు తీసుకొని వెధ జల్లారు .కిట్టు:-1000కేజీలు:-25రకాలు:-30ఈ కిట్టు వల్ల లాభం ప్రధాన పంట పెట్టేముందు పలురకాల విత్తనాలు చల్లుకుంటే ప్రధాన దిగుబడి పెరుగుతుంది పురుగులు తెగుళ్ల రాకుండా నివారించవచ్చు, నేల సారవంతం పెరుగుతుంది అలాగే నేలలో తే మశాతం పట్టి ఉంచే గుణం అనేది పెరుగుతుంది 365 రోజులు భూమిని కప్పి ఉంచవచ్చు నేలలోపోషకాలు సూక్ష్మ పోషకాలు నేలకు అందించవచ్చుముఖ్యంగా మామీడి తోటల్లో పూత నిలబడడం లేదు మామిడి తోటల్లో నవధాన్య విత్తనాలు చల్లడం వలన పూత పిందెలు నిలబడే దానికి నమస్కారం ఉంటుంది కాబట్టి నేల ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నవధాన్య సాగు అనేది చాలా మంచిది కాబట్టి ప్రతి రైతు పలు రకాల విత్తనాలు సాగు చేయాలని కోరుకుంటున్నాముమండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇంచార్జ్ గంగిరెడ్డిఐ సి ర్ పి లు:-గణేష్, అంజనమ్మ, ధనలక్ష్మి, రాధ, కనకమ్మా,వీరారెడ్డి, రైతు గోవర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది

# మా ప్రిన్సిపాల్ పై నిందలు వెయ్యద్దండి.

**ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు**

**పోలీస్ ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేయాలని డిమాండ్.**

**గ్రీవెన్స్ లో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ కు వినతి.**

**తండ్రి,కూతుళ్ల లాంటి అనుబంధాన్ని తప్పుదారి పట్టించారని ఆవేదన.**

**ప్రిన్సిపల్ వెంకటపతి పై పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలి.**

**రూమర్స్ సృష్టించిన జులాయిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి24 :మా ప్రిన్సిపాల్ పై కొందరు ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా లేనిపోని నిందలు వేసి వీడియోతో రూమర్స్ సృష్టించి అక్రమ కేసు బనాయించారని కదిరి ఎస్.కె.ఎల్.ఎన్.ఎస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు తల్లిదండ్రులతో హాజరై ప్రిన్సిపాల్ వెంకటపతి పై పెట్టిన కేసును కొట్టివేయాలని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ విద్యార్థులతో ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదని తెలిపారు.హెూలీ పండుగ రోజు కూడా విద్యార్థుల కోరిక మేరకే కళాశాల నిర్వహించారని, అందులో భాగంగా విద్యార్థినీలు బలవంతం చేస్తేనె హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారని సూచించారు.ఆ సందర్భంలో ఒక విద్యార్థిని చేతులు పట్టుకొని బురద గుంటలో వేయడం జరిగిందన్నారు.ఈ దృశ్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టి రూమర్స్ సృష్టించారని పేర్కొన్నారు.ఒకవేళ ప్రిన్సిపల్ దురుద్దేశంతో మమ్ములను తాకి ఉంటే వెంటనే విద్యార్థినీలు గాని, తల్లిదండ్రులు గాని పోలీసులకు ఫిర్యాదు చేయడంజరుగు తుందన్నారు.కానీ మా ప్రిన్సిపల్ వల్ల మాకు ఎప్పుడేగాని ఎటువంటి ఇబ్బంది కూడా కలగలేదని చెప్పారు.ఒక తండ్రి కూతుర్ల లాంటి అనుబంధాన్ని కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా తప్పు దారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.దయచేసి పోలీస్ ఉన్నతాధికారులు పూర్వాపరాలు విచారించి ప్రిన్సిపల్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని విద్యార్థినిలు కోరారు.



## కొద్ది నిముషలలో గంగ్గమ్మ కు బాలికవలసిన దున్నపోతు పారిపోయింది : కందూరు గంగజాతర.

జనసముద్రం న్యూస్ మదనపల్లి, కందూరు సోమల, 24 మార్చి 2025: కొద్ది నిముషలలో బలి కావలసిన గంగమ్మ దున్నపోతు పారిపోయిన ఘటన కందూరు గ్రామం, సోమల మండలం లో చోటు చేసుకునింది. వివరాలలో కి వెలితే చిత్తూరు జిల్లా, సోమల మండలం, కందూరు గ్రామంలో ఘనంగా జరిగిన గంగజాతర లో ఉదయం అయిదు-ఆరు గంటల సమయం లో కొద్ది నిముషాలలో గ%శీ%గమ్మ కు దున్నపోతు ను బలి ఇవ్వనుండగా ఒక్కసారిగా దున్నపోతు మద్యం మత్తులో వున్న జాతర నిర్వాహుళ వద్ద నుంచి తప్పించుకొని కలికిరి రోడ్ లో పారిపోయి తరవాత కందూరు- వల్లిగట్ల ఏటి గుండా వెళ్లి సదరు గ్రామం లో ని కామిరెడ్డివారిపల్లి లో దొరికినట్టే దొరికి అక్కడ నుంచి తప్పించుకుని తన సొంత గ్రామమైన కోటకొండ వారి పల్లి లోని తన సొంత యజమాని దగ్గరకు చేరింది. తర్వాత నిర్వాహకులు యజమాని సహాయంతో దున్నపోతుని వెహికల్స్ లో కందూరు జాతర వద్దకు తీసుకువచ్చి సుమారు 9 :30 సమయంలో అమ్మవారికి వారికి దున్నపోతును బలి ఇవ్వడం జరిగింది. ఈ నాటకీయ పరిణామాల దృష్ట్యా గ్రామస్తులు అమ్మవారికి అపచారం జరిగిందని అమ్మవారికి పెద్ద ఎత్తున పూజలు జరిపించి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.



## ఎక్కడ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి దిష్టిబొమ్మలు దగ్ధం చేయనీయం

జనసముద్రం న్యూస్ మదనపల్లె, 24 మార్చి 2025: రాష్ట్రంలో మాల మహానాడు సభలకు అనుమతి నిరాకరించడంతో స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మరియు టౌన్ లో పెద్ద ఎత్తున మాల మహానాడు కార్యకర్తలు ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్య మంత్రి దిష్టిబొమ్మలకి దగ్ధం చేసి నిరసన తెలుపుతారన్న ముందస్తు సమాచారంతో మదనపల్లి డిఎస్పి తదితర పోలీస్ యంత్రాంగం సన్నద్ధమై మదనపల్లె లో ఎక్కడ ఎలాంటి ర్యాలీలు గాని దిష్టిబొమ్మలు తగలబెట్టడం గాని జరగనీయకుండా ముందస్తు బందోబస్తు కు సిద్ధమని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హాజరై పకడ్బందీగా లా అండ్ ఆర్డర్ పర్యవేక్షించారు.




## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భముగా

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చ్ 24

భీమడోలుజి సామాజిక ఆరోగ్యకేంద్ర భీమడోలు నందు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది హాస్పిటల్ సూపర్డిఇండెంట్ Dr.N.సునీత మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవటం,బరువు తగ్గటం దగ్గినప్పుడు రక్తపు చారలు ,కనిపించుట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించుకోవాలి మనదగ్గర true naat అందుబాటులో వుంది టీబీ నిర్ధారణ ఐతే మందులు అందుబాటులో వున్నాయి అని తెలియచేశారు టీబీ నియంత్రణ పర్యవేక్షకులు శ్రీ తోట మనోజ్ కుమార్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారము కనుగోలు నిమిత్తము వ్యాధిగ్రస్తులు నీక్ష్యయ పోషణ యోజన పథకం కింద 6000 రూపాయిలు వ్యాధిగ్రస్తులకు ఇవ్వటం జరుగుతుంది కార్యక్రమమునకు పట్సమట్ల ధర్మరాజు ఉంగుటూరు శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని 15 మందికి ఫుడ్ బస్కెట్స్ అందించటం జరిగింది అస్పిటల్ సిబ్బంది మరియు జనసేనా నాయకులు సహాయ సహకారాలు అందించారు



## పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

### జిల్లా ఎస్పీ వి.రత్న

జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 60,పిటీషన్లు

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 24:-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు,రస్తా వివాదాలు,తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు,డీఎస్పీలు విజయ్ కుమార్, ఆది నారాయణ, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగోడి అండ తెలుగుదేశం జెండా తెలుగుదేశం పార్టీ కార్యాలయం.




జన సముద్రం న్యూస్ మాచర్ల పార్టీ కార్యాలయం, మార్చి 24.

తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవవర్గంలో అధికారం కోల్పోయి రెండు దశాబ్దాలు గడిచింది. రెండు దశాబ్దాలుగా ప్రత్యర్థులు నిర్మించుకున్న కంచు కోటలను మన మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూకటి వేళ్ళతో పెకిలించి నియోజకవర్గ చరిత్రలోనే కనీవిని ఎరుగని మెజార్టీతో విజయం సాధించి మాచర్ల నడిబొడ్డున తెలుగుదేశం జెండా ఎగరవేయడం జరిగింది. ఈనెల 29-03-2025 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు దశాబ్దాల తరువాత నియోజకవర్గంలో విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా ఆ రోజున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నాయకులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి సూచనల మేరకు లిప్రతి ఒక్క పల్లెలో/పట్టణంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడించాలని తెలియ జేయ దం జరిగింది. ఆ దిశగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నాము.




## పెండింగ్ లో ఉన్న ఎనిమిది నెలలు జీతాలు ఇవ్వాలి

### తహశీల్దారికి వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ

ఓ డి చెరువు,జన సముద్రం న్యూస్,మార్చి 24:-

ఓ డి చెరువు మండలం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ అనంతచారి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మండల కన్వీనర్ కుళాయప్ప మాట్లాడుతూ పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికుల కు పెండింగ్ లో ఉన్న 8నెలలు జీతాలు ఇవ్వాలని,పనిబారం తగించాలి,పీ ఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,కార్మికులు పై రాజకీయ వేధింపులు ఆపాలి,అక్రమ తొలగింపు ఆపాలి, కార్మికులును ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలి.కార్మికులుకు గ్రాడ్యూటీ ఇవ్వాలి. కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో సమ్మె చేస్తామని వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో కార్మికులు ఆంజనప్ప,గంగులప్ప, లక్ష్మీదేవి, నిర్మల శ్రావణి, నాగమ్మ,సాలెమ్మ,భాగ్యమ్మ, ఓబుళమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించిన కదిరి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది

కదిరి,జన సముద్రం న్యూస్, మార్చి 24:-

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం ఏరియా హాస్పటల్ సూపరెంటెంట్ డాక్టర్ హుస్సేన్‌డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో కదిరి ఏరియా హాస్పిటల్ నుండి టవర్ క్లాక్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా హాస్పటల్ సూపరెంటెంట్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరము ఉంటే కచ్చితంగా దగ్గర ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ళ పరీక్ష ఎక్స్ రే లు తీయించుకుని వ్యాధి నిర్ధారణమైనట్లయితే మందులు సక్రమంగా ఆరు నెలలు మింగాలి ఈ మందులు పరీక్షలు అన్నీ ఉచితంగా చేయబడతాయని తెలియజేశారు.అంతే కాకుండా టీబి సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ టీబి పేషెంట్ పౌష్టికాహారం కొరకు ప్రభుత్వం చేత నెలకు 1000 చొప్పున ఆరు నెలలకు 6000 రూపాయలు జమవుతాయని అలాగే గళ్ళ పరీక్షలో పాజిటివ్ వచ్చిన రోగి ఇంట్లో వారందరికీ గళ్ళ పరీక్షలు చేసి టీబి ఉంటే టీబీ మందులు ఇస్తారు లేకపోతే ప్రివెంటివ్ అనగా ముందస్తుగా వ్యాధి రాకుండా మందులు అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం యొక్క ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మరియు డాక్టర్ సులేమాన్,జన జాగృతి సిబ్బంది,ఏ ఆర్ టి,ఐ సి టి సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో నిలిచిన గృహ నిర్మాణ ప్రాజెక్టులకు రూ.226.7 కోట్లు మంజూరు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (మార్చి 24): గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఏలూరు జిల్లాలో మధ్యతరగతి వర్గాల గృహాల కోసం ప్రత్యేక విండో కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన నిధులు, వారికి అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.మధ్యతరగతి గృహాల కోసం ప్రత్యేక విండో ద్వారా నిధులు సమకూర్చబడిన ప్రాజెక్ట్‌ల కింద 50 వేల గృహాలు పూర్తయ్యాయని, 2025 ఫిబ్రవరి 28 నాటికి 40 వేల అదనపు యూనిట్లను పూర్తి చేయడానికి ఫండ్ సదుపాయం కల్పిస్తోందని కేంద్ర మంత్రి బదులిచ్చారు.వివిధ రాష్ట్రాలలో నిలిచిపోయిన గృహనిర్మాణ ప్రాజెక్టులను పునరుద్ధరించడంలో గణనీయమైన పురోగతి సాధించబడిందని, ఆంధ్రప్రదేశ్ లోని రెండు ప్రాజెక్టుల్లో 970 గృహాలకు రూ. 226.7 కోట్లు మంజూరు చేయగా, 2025 మార్చి 7 నాటికి రూ. 146.1 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.ఫండ్ కింద ఆంధ్ర ప్రదేశ్‌లోని కాజా, వైజాగ్, ఏలూరు ప్రాంతాలల్లో నిలిచిపోయిన గృహ నిర్మాణ ప్రాజెక్టులకు ఎలాంటి నిధులు కేటాయించలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.మధ్యతరగతి గృహాల కోసం ప్రత్యేక విండో (SWAMIH) ఫండ్ పై అవగాహన కల్పించడానికి కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, రాయల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ చార్టర్డ్ సర్వేయర్స్ వంటి సంస్థలు నిర్వహించే వివిధ సదస్సుల్లో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.



## వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 24.

మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా స్వామివారిని అలంకరించి కళ్యాణ మండపం లోకీ అర్చకులు తీసుకొని వచ్చారు. అనంతరం గోవిందమ్మ అమ్మవారిని ఎదురుగా కూర్చోబెట్టి కళ్యాణ తంతును ఆలయ అర్చకులు శ్రీనివాసచారినిర్వహించారు. కళ్యాణ పీటలపై మేడం వెంకటేశ్వర్లు , శంకర్ రెడ్డిదంపతులు కూర్చున్నారు. స్వామివారి కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు పలు గ్రామాలు నుండి తరలివచ్చారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక అలంకరించి పురవీధుల్లో కోలాటాలు మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వంశంపార్య ధర్మకర్త అల్లం కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీని విమర్శించే స్థాయి విడుదల రజనీకి లేదు : టీడీపీ నేతలు

జనసముద్రం న్యూస్ కారంపూడి. మార్చి 24.నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ను విమర్శించే స్థాయి మాజీ మంత్రి విడుదల రజినీకి లేదని మండల టీడీపీ నేతలు అన్నారు. కారంపూడి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ విడుదల రజిని చేసిన తప్పులు అన్నీ కప్పిపుచ్చుకోవడానికి .. ఎంపీ పైన నిందల వేయడం హేయమైన చర్య అన్నారు. విడుదల రజిని, వాళ్ళ మరిది గోపి చేసిన తప్పులకి శిక్ష తప్పదు అని అన్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని .. అవినీతికి పాల్పడ్డ మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డే.. నిన్ను నమ్మక.. చిలకలూరిపేట నుండి గుంటూరు పంపించిన మాట వాస్తవం కాదా అని వారు అన్నారు. విడుదల రజని చేసిన అవినీతి పనులన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని అన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయాలు పై.. విడుదల రజిని మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు అన్నారు.గత ప్రభుత్వ హయంలో భూదందా లు,అవినీతి,అరాచకాలు విచ్చలవిడిగా చేసి నేడు కేసుల నుంచి తప్పించుకునేందుకు ఇతరుల పై నిందలు వేయడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రాము, బోల్నేది శ్రీనివాసరావు,బోల్నీడి కోటేశ్వరరావు, గాడిపర్తి పూర్ణయ్య, నాగుర్,కొండ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన.సిఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు.

## జేసీ పి.ధాత్రిరెడ్డి తో కలిసి పోలవరంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 24 పోలవరం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని, ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారన్నారు. ముఖ్య మంత్రి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించే ప్రదేశాలలో పనుల ప్రగతి సూచించే విధంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి, వివరాలు సీఎం కి తెలియజేయాలన్నారు. ఆయా ప్రదేశాల లో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే శాసనసభ్యులు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రివర్యులు పాల్గొనే ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, వడదెబ్బ నివారణకు సంబందించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ సూ పెరిం టెండెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, డిఈ డి.శ్రీనివాస్, సిఐ బాల్ సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా.కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయం.రైతుల వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యం.ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 24 కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని




డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షుడు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల29 వ తేది లోపు రేషన్ కార్డుదారులకు ఈకేవైసీనమోదు తప్పనిసరి,

### జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, మార్చి 24:ఈ నెల29 వ తేది లోపు రేషన్ కార్డుదారులకుఈకేవైసీనమోదు తప్పనిసరి, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సోమ వారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసర ఫరాల కమీషనర్ వారు రేషన్ కార్డుదా రులకు ఈకేవైసీ నమోదు తప్పనిసరి,లేనిచో రేషన్ కార్డు లోఈకేవైసీ చేయించు కొని కార్డుదారులు సంభందించి యూనిట్స్ తొలగిం చడబ దతాయి.తరువాత కొత్త రేషన్ కార్డులు కానీ లేదా ఉన్న రేషన్ కార్డు లో కానీ తొలగించిన సభ్యులను చేర్చడము వీలుపడదు అని తెలియచేయడమైనది.ఈకేవైసీ నమోదు తప్పనిసరి,ఈ నెల29 వ తేది లోపు గడువు విధించబడింది.శ్రీ సత్యసాయి జిల్లాలోని 16,89,531 రేషన్ కార్డుదారులకు ఇప్పటివరకు I 5,17,689 మంది ఈకేవైసీ చేయించుకున్నారు.ఇంకా 1,71,842 పెండింగ్ ఈకేవైసీకి సంభందించిన లబ్దిదారులు,తప్పనిసరిగా మీ గ్రామ,వార్డు సచివాలయాల మొబైల్ యాప్,మరియు రేషన్ షాపులోని



ఈ-పాస్ పరికరాల ద్వారా ఈకేవైసీని అప్డేట్ చేయించు కోవాలని తెలియజేస్తున్నాము,5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా మిగిలిన లబ్దిదారులందరి ఈకేవైసి పూర్తి చేయించుకోవాలని పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే వాటిలో పారదర్శకత కోసం జాతీయ సమాచార సంస్థ (ఎన్ ఐ సీ) ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ సమీకరిస్తున్నారు.శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ వారు ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ లేకున్న సరకులు ఇచ్చేవారు.ఇకపై అలా కుదరదని వారంతా వెంటనే ఈకేవైసీ చేయించు కోవాలని లబ్ది దారులందరికి విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికే ఈకేవైసీ పెండింగ్ ఉన్నవారి వివరాలు తహసిల్దారులు, పౌర సరఫరాల ఉపతసిల్దార్లు,ఎఫ్ బీ షాపు డీలర్లు అందరికి మరియు ఆయా పంచాయితీలకు సమాచారం అందించారు. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారందరూ ఈ నెల29 లోపు మీ రేషన్ షాపు నందు ఈకేవైసీనమోదు చేసుకోవాలని తెలియ చేయడమైనది.ఈ అవకాశంను ఈకేవైసీపెండింగ్ వున్న లబ్ది దారులందరు ఉపయోగించు కోవాలని తెలియజేస్తున్నాము, తహ సిల్దార్ లు ,సి ఎస్.డి.టీ లు మరియు ఎఫ్ బీ షాపుడీలర్లు అందరికి ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చెయ్యా లని శ్రీ సత్య సాయిజిల్లా సంయుక్త కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## శ్రీ కాళహాస్తి కాలని ప్రజల 23ఏళ్ల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు**

**నెల రోజుల్లో ఇంటింటికి త్రాగునీరు అందించే బాధ్యత నాది:ఎమ్మెల్యే రాము**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్. 24.

శ్రీకాళహస్తి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే రాము శ్రీకాళహస్తి కాలనీ ప్రజల రెండు దశాబ్దాల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని...నెల రోజుల్లో ఇంటింటికి త్రాగునీరు అందించే బాధ్యత నాదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం శ్రీకాళహస్తి కాలనీలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు.కాలనీలో నీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి తీసుకుంటున్న చర్యలను స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే రాము వివరించారు.గత ప్రభుత్వ తప్పిదాల వల్ల శ్రీకాళహస్తి కాలనీ సాంకేతికంగా ఇంకా పురపాలక సంఘంలో కలవకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజలతో ఎమ్మెల్యే రాము



అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... శ్రీకాళహస్తి కాలనీలో ప్రజలకు ఇంటింటికి పైప్లైన్ ఏర్పాటుచేసి త్రాగునీరు అందించే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య విధానాలతో పైప్లైన్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని... కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి పాడైన చోట్ల పైపులైన్లకు పరమ్మత్తుల పనులను ముమ్మరంగా చేస్తున్నామని ఎమ్మెల్యే రాము ప్రజలకు తెలిపారు.ప్రస్తుతం పైప్లైన్ల లో నీటి సరఫరా ట్రయల్స్ జరుగుతున్నాయని, మరో నెల రోజుల్లో ప్రతి ఇంటికి వ్యక్తిగత త్రాగునీటి కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియ



మొదలవుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. అస్తవ్యస్తంగా ఉన్న గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్ ను గాడిలో పెడుతున్నామని, రానున్న రోజుల్లో ప్రజలకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రామ పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో ఎండిఓ విష్ణు ప్రసాద్, రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఆర్.ఐ. నాగబాబు, టిడిపి నాయకులు సమ్మెట బ్రహ్మాజీ, పంద్రాజు సాంబయ్య,ఉంగరాల మురళీ, వడ్లాని పిచ్చయ్య, దుద్దు రవి, మండల పరిషత్ మరియు రెవిన్యూ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి, మరో వ్యక్తి కి తీవ్ర గాయాలు

జనసముద్రంన్యూస్, మార్చి 24, వెల్దుర్తి.



ఇద్దరు వ్యక్తులు వెళ్తున్న బైక్ ను ఆటో ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన, మరో వ్యక్తి తీవ్ర గాయాలయిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో సోమవారం జరిగింది. బోయ వెంకటరెడ్డి, ఈదర అశోక్ రెడ్డి పొలం పనులు ముగించుకొని బైక్ మీద ఇంటికి వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఆటో ఢీకొట్టడంతో అశోక్ రెడ్డి (30) అక్కడికక్కడే మరణించగా , తీవ్ర గాయాలయిన వెంకటరెడ్డి నీ స్థానికులు హుటాహుటిన మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విజయవాడలో జరిగిన రాష్ట్ర ఎన్నికల సమావేశం

## జోనల్ 3 ఇన్చార్జి గా గుండాల సైదులు యాదవ్ నియామకం



మాచర్ల, మార్చి 24, జనసముద్రంన్యూస్. విజయవాడలో పార్టీ ఆఫీసు నందు జరిగిన స్టేట్ ఈసీ సమావేశంలో గుండాల సైదులు యాదవ్ జోనల్ 3 కి ఇన్చార్జిగా రాష్ట్ర కమిటీ ప్రకటించడం జరిగింది. బాపట్ల, గుంటూరు, పల్నాడు కృష్ణా జిల్లాలకు ఇన్చార్జిగా బాధ్యతలు వహిస్తూ పార్టీని బలోపేతం చేయాలని బెహన్ మాయావతి జోనల్ సిస్టం పార్టీ సంస్థాగత 2007 పార్టీ విస్తరణ నిబంధన లో భాగంగా ఈ క్కడనన్ను ప్రకటించారని రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ సోమవారం పదవి బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది అందర్నీ కలుపుకుంటూ బహుజన కులాలైన అన్ని సామాజిక వర్గాలను భాగస్వాములుగా చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని తెలియజేయడం జరిగింది.




## భర్తను హతమార్చిన భార్య

జనసముద్రం న్యూస్ మార్చి 24 జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో గంధం శాంతకుమారి తన భర్త బోసుబాబు హత్య కేసులో ప్రధాన సూత్రధారిగా నిలిచింది. మృతుడు 18-03-2025న ఉదయాన్నే రక్తపు మడుగులో కనపడగా, ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మరుసటి రోజు మధ్యాహ్నం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో, గంధం శాంతకుమారి తన మేనమామ అయిన సొంగా గోపాలరావుతో వివాహమునకు ముందే ప్రేమలో మునిగినట్టు తేలింది. వివాహం తరువాత కూడా శాంతకుమారి, గోపాలరావుతో గూడా వివాహేతర సంబంధం కొనసాగిస్తూ, తన భర్తకు తెలియకుండా ఫోన్లో మాట్లాడేది. శాంతకుమారి భర్త బోసుబాబు ఇతర మహిళలతో వివాహేతర సంబంధాలు పెట్టుకోవడంతో, తన భార్యను మానసికంగా, శారీరకంగా హింసించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఆమె గోపాలరావుతో కలిసి తన భర్తను హత్య చేయాలని నిర్ణయించుకుంది. 17-03-2025 రాత్రి, శాంతకుమారి మెసేజ్ ద్వారా గోపాలరావును ఇంటికి పిలిపించగా, నిద్రలో ఉన్న బోసుబాబును ఇనుప రాడ్డుతో గోపాలరావు మోది హతమార్చాడు. ఆపై గోపాలరావు అక్కడినుండి పారిపోయినాడు. దర్యాప్తులో ముద్దాయిల నుంచి నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్డు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎటువంటి రాజకీయ కోణం లేదని, దర్యాప్తు విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని కేసును సవివరంగా పరిశీలించి నేరస్తులను అరెస్ట్ చేశారు.





## టిడిపి మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో సీ ఎం సహాయనిధి

ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చ్ 24

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు మేజర్ గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె వడ్డీ పల్లె బి. సి సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబానికి ఈ. జతిన్ కుమార్ తల్లి ఇరుగు దిండ్ల దేవి వారికి నాలుగు లక్షల రూపాయలు చెక్కును కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి గారి శ్రీమతి ముక్కా వరలక్ష్మి రెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి , ఆధ్వర్యంలో నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్క వివేకనంద రెడ్డి (స్థానిక ఓసి కాలనీ యువ నాయకులు) సీ.ఎం, సహాయ నిధి చెక్కు నాలుగు లక్షల రూపాయలను స్థానిక టిడిపి కార్యకర్త కోటకొండ రామయ్య  ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పల్లపు. వెంకటేష్, యాదవ కాలనీ కార్యకర్త శివ, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆన్లైన్ బెట్టింగులు పాల్పడి ప్రాణాలు తీసుకోకండి

## తెలుగు యువతఅధ్యక్షుడు కొలిమి పకీరయ్య



లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 24 లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మరియు యువత మంత్రి  మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డీ సారధ్యంలో  మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పక్కీరయ్య సిఐ కొండారెడ్డి ఎస్ఐ రవీంద్రబాబు సహకారంతో నేటి సమాజంలో విద్యార్థులు యువకులు చాలామంది ఆశపడి ఇప్పుడు ఇప్పుడు కలిగే జల్సాల కోసం ఉన్న డబ్బులు పోగొట్టుకొని అప్పులు తీసుకుని కుటుంబం కి తెలియకుండా తెలియకుండా వారు మానసికంగా బలి ఆత్మహత్యల రూపంలో తీసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులు స్నేహితులు అందరినీ కుటుంబాలను మరిచిపోయి వాటికి వ్యసనపరులై నాశనం చేసుకుంటున్నారు. వారికి ఇప్పుడు దొరికే సంతోషాన్ని గమనిస్తున్నారు కానీ రేపు ధన మానప్రాణాలని పోగొట్టుకుంటున్నారు వాళ్లు వారి కుటుంబాలని చిన్నాభిన్నం చేస్తున్నాయి. అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం కఠినమైనటువంటి శిక్షలను చర్యలను పోలీసు వారికి తీసుకోమని ఎక్కడ మట్కా జూదం ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్లు ప్రోత్సహించకుండా ఆదిలోనే వాటిని వాటిపైన ఆలోచనలను తుంచి వేయాలని హెచ్చరించారు. కాబట్టి విద్యార్థులు యువకులు ఇలాంటి వారికి దూరంగా ఉండి బాగా చదువుకుని మంచి ఉద్యోగాలను సంపాదించుకొని ఇష్టపడి పని చేసుకుంటూ వారి కుటుంబాలను చేసుకోవాలని మా వంతు ప్రయత్నం చేస్తున్నాము. అలాగే మా తెలుగు యువత అలాగే మా నారా లోకేష్  కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహించకుండా ఇంటిలోని తల్లి తండ్రి విద్యార్థుల పైన ఎప్పటికప్పుడు వాళ్ళను అబ్జర్వ్ చేస్తూ ఉండాలి. అలాగే యువకులు వాళ్ళ కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఇది చెడ్డ అని తెలియపరుస్తూ పిల్లలపైన విద్యార్థుల పైన  యువకుల పైన గమనిస్తూ ఉండాలి. ఇది బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిది మన సమాజం మన ఇల్లు బాగుంటే ద్వారా రాష్ట్రము కూడా బాగుంటుంది కాబట్టి ఓ యువత మేలుకో! నీ బంగారు జీవితానికి బాటలు వేసుకో అని మండల యువత తెలుగు మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య తెలిపారు. డాక్టర్ సెల్ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, తెలుగుదేశం నాయకులు మసూద్, నారకట్ల రమణ వెంకటేశు,మస్తాన్, హరి పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు



## మూల కారణం అన్వేషించిప్పుడు మాత్రమే ఈ సమస్యకు

## పరిష్కారం లభిస్తుంది:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,మార్చి:24తూర్పుగోదావరి  జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో జరుగుతున్న క్యాన్సర్ ఇంటింటికి సర్వే పై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశ%శీ%లో మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి  బ్లడ్ శాంపిల్స్ సేకరించాలని.దాని బట్టి ముందుకు వెళ్లాలని మూడు నెలల  తరవాత కూడా ఇప్పుడు టెస్టుల చేసిన వారికి మళ్ళీ చేస్తే కానీ క్యాన్సర్ నిర్ధారణ అవ్వదని .పూణే నుండి సైంటిస్టు,జలకాలుష్యం,వాయు కాలుష్యం, సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తారని.రాత్రిసమయంలో పోలీయూటెడ్ గ్యాస్ వదలడం వల్ల  రైతుల పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు అంటున్నారని. అన్ని శాఖల అధికారులు అప్రమత్తం అ య్యారని. డోర్ టూ డోర్ విచారణ చెయ్యాలన్నారు.అనుమానం ఉన్న  వారిని మాత్రమే కాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు..




## జాన్ వెస్లీకి సిపిఐ సన్మానం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సోమవారం, మార్చ్ 24:-  బ్రిటిష్ వాడిని గడగడ లాడించిన విప్లవ యోధుడు, ఏఐటియుసి ఏఐటియుసి వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ భగత్‌బిసింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పెద్దబీరవల్లిలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భం గా హాజరైన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.  వామపక్షాలుగా మండలంలో ఐక్యతగా కలిసి ఉంటామని వెస్లీ కి ఈ సందర్భం గా తెలిపారు. సన్మానించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులున్నారు.



## జన్నారం ఎంపీడీవో ఆఫీసులో

## నేడు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం

మార్చ్ 24 సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతం అయింది ప్రజల సమస్యలపై ఈరోజు రెండు దరఖాస్తు వారికి సంబంధించిన సమస్యలపై వచ్చాయని తక్షణమే వాటిని పరిశీలించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దరఖాస్తుదారులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జన్నారం మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్ వెల్లడించారు ఇప్పటికైనా ప్రజలకు ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని జన్నారం మండలంలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలపై రాబోయే రోజులలో ప్రజలకు ఉన్న సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ మరియు  ఎంపీడీవో సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు



## నిదానంపాటి లక్ష్మీ

## అమ్మవారి హుండీ ఆదాయం 38,62,340రూ.లు

జనసముద్రంన్యూస్, మార్చి 24, దుర్గి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని అడిగొప్పులలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. ఆదివారం జాతర జరుగగా భక్తులు కానుక రూపంలో సమర్పించగా వచ్చిన ఆదాయం 38 లక్షల 62 వేల 340 రూపాయలు అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

## మద్యం బాటిల్స్ దొంగతనం కేసులో నలుగురికి  శిక్ష ఖరారు.

### దౌర్జన్యంగా వాచ్మెన్ పై దాడి

### 4 సంవత్సరాలు జైలు శిక్ష విధింపు

### ధర్మాజీగూడెం ఎస్ ఐ. వెంకన్న వెల్లడి

లింగపాలెం, జనసముద్రం న్యూస్ మార్చి 24మండలంలోని   ధర్మాజీగూడెం గ్రామంలో2022 వ సంవత్సరం అక్టోబర్ నెల 20/21 తేదీ రాత్రి ధర్మాజీగూడెం శివారులో ఉన్న ప్రభుత్వ మద్యం షాపు వద్ద నలుగురు ముద్దాయిలు దౌర్జన్యంగా అక్కడ వాచ్ మెన్ పై దాడి చేసి నిర్బంధించి వైన్ షాపులో ఉన్న మద్యం బాటిళ్లను దొంగిలించిన కేసులో  మార్చి 24 వ తేదీన ఏలూరు జిల్లా 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి  న్యాయమూర్తి రాజేశ్వరి ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 268/2022 సెక్షన్ 342,458,395 ఐపీఎస్ కేసులో నలుగురు ముద్దాయిలు1 బోయిన శ్రీ సూర్య  2 తమ్మిశెట్టి గోపి  3 కోట శ్యామ్ కుమార్  4 కంభం అరవింద్  అను ముద్దాయిలను ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న, ఏలూరు కోర్టు కానిస్టేబుల్, కోర్టు మానిటరింగ్ సెల్ వారు కోర్టుకు హాజరు పరచగా సెషన్స్ జడ్జి ముద్దాయిలకి  ఒక్కొక్కరికి 4  సంవత్సరముల జైలు శిక్ష విధించారు. ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానాలను విధించడం జరిగిందని,  ముద్దాయిలను ఏలూరు సబ్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్ ఐ. వెంకన్న  తెలిపారు



## కళ్యాణం కమనీయం స్వర్ణగిరీశుడి  నిత్య కళ్యాణం.

### దివ్య సుందరంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం.

### అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో ఆదివారం రోజు ప్రాతః కాలంలో ఆలయ అర్చకులు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి తీసుకు రావడం జరిగింది. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరిలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సువర్ణభరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీవారిని కర్పూర మంగళహారతులను సమర్పించగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఇది ప్రజాపాలన కాదు - నిర్బంధ పాలన - కాంగ్రెస్ అరాచక పాలన

**ఇండ్లను ఆన్లైన్ లో నమోదు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకుండా మమ్మల్ని అరెస్టు చేయడమేమిటి?కేసులు పెట్టడమేమిటి?**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.24)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆఫీసు ముందు కూర్చొని ధర్నా చేస్తుంటే పోలీసు నిర్బంధాన్ని ఉపయోగించడమేమిటిని,అరాచక పాలన చేయడమేమిటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సోమవారం రోజున బీబీనగర్ ఎండిఓ ఆఫీస్ వద్ద ఆస్తిపన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయని గ్రామపంచాయతీ కార్యదర్శి పైన చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు వచ్చి అరెస్టు చేయడం,కేసులు పెట్టడం వల్ల తప్పులు చేసిన అధికారులను వెనకేసుకొని రావడమే అవుతుందని అన్నారు.అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీల తోపాటు ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ,ముందస్తు అరెస్టులతో నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శి అమలు చేయకుండా తీవ్రమైన తప్పిదాన్ని చేస్తున్న అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిఓ, డిపిఓలు ప్రభుత్వ పెద్దలు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కనుసన్ననలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.బీబీనగర్ లోని విజిపి వెంచర్ లో గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు విక్రయిస్తే పంచాయతీ అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని అన్నారు.చర్యలు తీసుకోకపోతే అందులో మీ వాటా కూడా ఉందని అనుమా నించాల్సి వస్తుందని తెలిపారు.పంచాయతీరాజ్ చట్టాన్ని బీబీనగర్ లో అమలు చేసే క్రమంలో ఎంపీఓ ఇచ్చిన రిపోర్టు అది తన వ్యక్తిగతమని,పంచాయతీరాజ్ చట్టాన్ని పక్కనపెట్టి ప్రభుత్వ పెద్దల ప్రలోభాలకు లోనై ఇచ్చినట్టుగా ఉందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారని,మరి బీబీనగర్ లో ఏం అడ్డం వస్తుందో చెప్పాలని అన్నారు. చట్టాన్ని అమలు చేయకపోతే ఆ చైర్ లో కూర్చునే నైతికతను కోల్పోతారని అన్నారు.ప్రభుత్వం ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు,ఇండ్లకు రుణాలు ఇచ్చినంత మాత్రాన అవి లబ్ధిదారుల సొంతం కాకుండా పోతాయా? ఎంపీఓ తన సొంత భూమి నుంచి ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారా? భవిష్యత్తులో అమ్ముకునే ప్రమాదం ఉన్నదని ఎంపీఓ తన వ్యక్తిగత రిపోర్టు ఇవ్వడం ఎలా సరైందో జవాబు చెప్పాలన్నారు.కొన్ని సంవత్సరాలు ఉండి పోయే ఎంపీఓ పేదల సంక్షేమాన్ని విస్మరించి పెద్దలకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని బీబీనగర్ లో అమలు చేయకుండా అడ్డుపడుతున్న ఎంపీఓపై,ఆ పై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నామ న్నారు.ఇట్టి విషయంలో ఈ నెల 19న జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ లకు ఈనెల 20న పంచాయతీరాజ్ కమిషనర్ కు జి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు ఒవల్దాస్ సతీష్,శ్రవణ్,కోట శంకర్, పంజాల జంగయ్య,వెలువర్తి శ్రీకాంత్,కుమ్మరి రాజు,పొట్ట యాదమ్మ, సత్తయ్య, వెంకటయ్య,పూలమ్మ, ఊట్కూరి పున్నమ్మ, గంగమ్మ,యాదగిరి, ముత్యాలమ్మ, పొట్ట రమేష్, పల్లెపాటి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ.

**డిసిసి అధ్యక్షులుఅండం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం...**

**జై బాబు జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో ముందుకెళ్దాం.**

**ఎంపీ చామంతి కిరణ్ కుమార్ రెడ్డి స్వాగతం సన్మానించిన సేవాదళ్ నాయకులు.**





జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి-యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మున్నూరు కాపు భవనంలో సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మండల టౌన్ అనుబంధ సంఘ నాయకులు తో మీటింగ్ ఏర్పాటు చేయనైనది తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన భువనగిరి అసెంబ్లీ ఆలేరుఅసెంబ్లీరాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలం టౌన్ వార్డులు గ్రామ హాలో జై బాబు జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో జిల్లావ్యాప్తంగా సంవత్సరం పాటు ప్రతి గ్రామంలో మండలంలో జై భీమ్ నినాదంతో ప్రజలు మమేకంతో ముందుకెళ్తాం కాంగ్రెస్ పార్టీ చరిత్రతో ప్రతిష్టపరుస్తాంరోజుకు రెండు మరియు బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్భార తదేశంలో విపత్కర పరిస్థితిలో ఎదుర్కొంటుంది గత పది సంవత్సరాలు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించాల్సిన పాలకుల రాజ్యాంగ ఇచ్చిన స్వేచ్ఛ కాలరాస్తూ నేటి బిజెపి పాలకులు తీరు తీవ్రంగా ఆక్షేపనీయంగా ఉంది రాజ్యాంగం ఇచ్చిన మాత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు తిండి పూజ అన్నిటిపై ఆకాంక్షలు పెడుతూ ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం బాధ్యత ప్రతి భారతీయునిపై ఉన్నది. అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించు కుందాం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ఉద్దేశం. ప్రతిజ్ఞ కార్యక్రమం కూడా ఉన్నది. భారతీ యులైన మేము రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైంది గా ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా భావిస్తాం మాకు సర్వ బహుమత లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకుని దానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన బావ ప్రకటన అంతస్తులోనూ అవకాశంలోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల బాధ్యతలు రాజ్యాంగాన్ని కల్పించింది. ఇటీవల పరిణామాల రాజ్యాంగ స్ఫూర్తి నీ దెబ్బ తీస్తున్న ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతి నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మునుగడ కోసం విదేశీయులను రెచ్చగొడుతు న్నాయి. ఇలాంటి తరుణంలో శాంతి ఆ హింస లను మూల సూత్రంగా మనకు బోధించిన మహాత్ముని స్ఫూర్తి గా మనుషులంతా ఒకటే రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలుపరుస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకిత భావం తో హర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఈ కార్యక్రమం లో అన్ని మండల అధ్యక్షులు టౌన్ బ్లాక్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మార్కెట్ చైర్మన్ మహిళా అధ్యక్షురాలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ సేవాదళ్ డిసిసి అధ్యక్షులు ఆడం సంజీవ రెడ్డి గారికి సన్మానం అలాగే రాష్ట్ర పిసిసి కోఆర్డినేటర్ సంధ్య రెడ్డి గారికి స్వాగతం పలికినం మన బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి సన్మానం చేసిన ఈ కార్యక్రమ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కృష్ణారెడ్డిభరత్ గౌడ్ కానుగు బాలరాజ్ యాదగిరి నరసింహారెడ్డి మధుసూదన్ రెడ్డిరాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ డాకూర్ ప్రకాష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సేవాదళ్ సప్పిడి శిరీష యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ అంకం రాజేష్ మండల అధ్యక్షులు రాజశేఖర్ నూటకొండూర్ అధ్యక్షులు జల్తారాజు ఆలేరు అధ్యక్షులుసురేందర్ రాజు గౌడ్ వేషాల ఉమేష్ పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్

**గాంధీ, అంబేద్కర్ల ఔచిత్యంపై ప్రజలకు అవగాహన సమావేశం**


**జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ , పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు. జై భీమ్... జై సంవిధాన్ పేరుతో ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం ప్రిపరేషన్ మీటింగ్ ,సన్నాహక సమావేశం ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొని పలు సూచనలు చేసిన భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గం రాష్ట్ర కోఆర్డినేటర్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సవిధాన్ 1925 అధ్యక్షుడు అయ్యాడు నేటికి 100 సంవత్సరాలు అయింది వారిని స్మరించుకుంటూ స్వాతంత్రం తెచ్చిన బాపుని అంబేద్కర్ ని అవమానపరిచిన రాజ్యాంగం రాసి 70 ఏళ్ల స్వతంత్ర చెక్కుచెరగకుండా ప్రపంచంలోనే పేరు కాంచిన రాజ్యాంగ నిర్మాతను నిండు సభలో అవ్వనపర్చిన అమిత్ షా ఆయన అవన్నీ నీలనా చెయ్యడాన్ని ప్రజలను చైతన్యం చేసి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం గ్రామ గ్రామాన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సవిధాన్ కాపాడుకోడం కోసం గ్రామ గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాట చరిత్రని యువకులకు విద్యార్థులకు తెలపడమే మన బాధ్యత ఇది ఆనాటి స్వాతంత్ర పోరాటం బ్రిటిష్ ఎలా ఇబ్బంది పెట్టారో ఈనాడు బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా కూడా పేదవారిని మనుమార్తం కలుపుతారు కాబట్టి దాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యం చేసి రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కార్యక్రమాలు కూడా ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారుడిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటిగా పాదయాత్ర చేసి తెలంగాణని ముందు వరుసలో ఉంచుతానని అన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ముందు వరసలో ఉంచుతానని అన్నారుఎంపీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుద్దామని కుట్రలు చేస్తున్నది ప్రజలను ఎంత చైతన్యం చేసి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సాయి రఘురాం రెడ్డి, కారం వెంకటయ్య ఎమ్మెల్యేపాయం వెంకటేష్, డిసిసి ప్రెసిడెంట్ వీరయ్య, కోరం కనకయ్య, రవిశి రెడ్డి, నాగ సీతారాములు, శ్రీనివాస్, శీను, ఎర్రటి కోటేశ్వరరావు, చీకటి కార్తిక్, సురేష్, నరసింహా రావు, మహమూద్ ఖాన్, అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్వర్ణ గిరి శ్రీమన్నారాయణ దివ్య క్షేత్రంలో శ్రావణ నక్షత్రం శుభ స్వామి వారి గిరి ప్రదర్శన.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి శ్రావణ నక్షత్రం శుభ సందర్భంగా 25 మంగళవారం రోజు స్వామి వారి గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులందరూ మంగళవారం రోజున ఉదయం 6.15 నిమిషాలకు స్వామివారి పాదాల వద్దకు సాంప్రదాయ దుస్తులతో రాగలరు. భక్తులకు మనవి. స్వర్ణ గిరి శ్రీమన్నారాయణ దేవాలయ కమిటీ తెలిపారు.





## ఎస్ఎల్ఎంఎస్ రియల్ ఎస్టేట్ కన్స్ట్రక్షన్ డబుల్ రిజిస్ట్రేషన్. తో ఘరానా మోసం.

**ప్లాట్ల ను కబ్జాచెసి అమాయక ప్రజలు మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ యజమానులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు.**

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

యాదాద్రి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ విలేజ్ లోని సర్వే నంబర్ 46 46ఇ, 46/%ూ%, 46/ఇ, 47 , 48, 49, 50, 51, 52 %డ% 379. లోని 67 ఎకరాల వ్యవసాయ భూమిని బండారు జనార్ధన్ అనే వ్యక్తి ( ఎస్ ఎల్ ఎన్ ఎస్ రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ పేరు మీదగా కొనుగోలు చేయడం జరిగింది 2008లో ఆ భూమిని ప్లాట్స్ గా విభజించి అందరికీ రిజిస్ట్రేషన్ ద్వారా అమ్మడం జరిగింది, ఇప్పుడు అదే భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసి మాకు ప్లాట్లుగా చేసి ఇచ్చిన హద్దులను అన్నిటిని తీసివేసి గవర్నమెంట్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క స్కీములు, రైతుబంధు లాంటివి. వాళ్లే తీసుకుంటున్నారు తిరిగి ఆ భూమిని ఇతరులకు విక్రయించడానికి చూస్తున్నారు తెలిపారు. తిరిగి ఇప్పించాలని

# బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

**- ఎస్సై సాయికుమార్**




కామేపల్లి జన సముద్రం మార్చి 24:

యువతను బెట్టింగ్ యాప్స్ వంటివ్యసనాల నుండి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలని కామేపల్లి ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఈ వ్యసనాలు సరదాగా మొదలై, క్రమంగా అప్పుల ఊబిలోకి దారితీసి, ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవచ్చని ఆయన యువతను హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వినియోగాన్ని గమనించాలని, అవసరానికి మించిన డబ్బులు ఇవ్వకూడదని ఆయన సలహా ఇచ్చారు. బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మొబైల్ ఫోన్లలో బెట్టింగ్ యాప్స్ ఉన్నట్లు తేలితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై సాయి కుమార్ స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని, డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




## ప్రజావాణి కార్యక్రమం

జన సముద్రం న్యూస్ భీమారం మార్చి 24: భీమారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు, ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ భీమారంలో రెండుభూ సమస్యలు, కాజిపల్లి గ్రామంలో భూ సమస్య, నర్సింగాపూర్ లో చెరువు పూడికతీత, ఆరేపల్లి ఎర్ర చెరువు కాలువల పూడికతీత, సంబంధిత ఫిర్యాదులు వచ్చినట్టు వాటిని సంబంధిత శాఖలకు పంపించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్టు ఎంపీడీవో మధుసూదన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమారం తహసిల్దార్, సదానందం, ఎస్సై కే శ్వేత, ఇరిగేషన్, ఐకెపి అధికారులు పాల్గొన్నారు



## సింగరేణి అధికారులు కార్మికులను వేధించడం మానుకోవాలి:

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 24: సింగరేణి అధికారులు కార్మికులను వేధించడం మానుకోవాలని హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ అన్నారు, సోమవారం రోజున ఇందారం వన్ ఎ బొగ్గు గని హెచ్ఎంఎస్ నాయకులతో కలసి సందర్శించారు, ఆయన మాట్లాడుతూ చీటికిమాటికి అధికారులు కార్మికులకు బెదిరింపు లెటర్లు, చార్జిషీట్లు ఇస్తూ వేధింపులకు గురిచేస్తున్నట్టు, సపోర్టు మెంట్ కార్మికులు పనిస్థలాల్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా 15 రూఫ్ బోటింగ్ వేసిన బెదిరింపు లెటర్లు ఇస్తూ, జీతంలో కోత విధిస్తున్నారని, మ్యాన్ రైడింగ్ ఆపరేటర్ ను రెండు మూడు రకాల పనులకు వాడుతున్నారని, సర్ఫేజ్ ఇన్స్పెక్షన్ చార్జిషీట్లు, జారీ చేస్తూ కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని, కొంతమంది అధికారులు ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ గని మేనేజర్ ను తప్పు దోవ పట్టిస్తున్నారని సమస్యల మీద ప్రశ్నించిన కార్మికులను టార్గెట్ చేసి వేధిస్తున్నారని, మ్యాన్ రైడింగ్ నెమ్మదిగా నడవడం వల్ల కార్మికులు పని ముగించుకొని గని ఉపరితలానికి వచ్చేసరికి చాలా ఆలస్యం అవుతుందని, సింగరేణి అధికారులు కార్మికుల తో పాటుగా గనిలోకి వెళ్లి పని స్థలాలను పర్యవేక్షిస్తూ కార్మికులు డ్యూటీ ముగిసిన వెంటనే వారితో పాటే గని ఉపరితలానికి వచ్చినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని, గనిలో కార్మికుల కు ప్రమాదాలకు గురైనప్పుడు విచారణ పేరుతో కార్మికులను వేధించరాదని, ఇప్పటికైనా కార్మికులను వేధించడం మానుకోవాలని, ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ పై సింగరేణి అధికారులు దృష్టిపెట్టాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్, మీసా కొమురయ్య, ఎర్రంశెట్టి సాయికుమార్, దుర్గం లక్ష్మణ్, చెవుల శ్రీనివాస్ పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 25 మార్చి,2025

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కామేపల్లి జనసముద్రం మార్చి 24:
మండలంలోని పింజరమడుగు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, పింజరమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సభ్యులు పుట్టల వెంకటేష్, గద్దపాటి నాగరాజు, చిప్పలపల్లి మధు, మునగాలేటి ముత్తయ్య, తోటపల్లి నరేష్, చిప్పలపల్లి అజిత్, కర్రీ దేవా, తగరం అఖిల్, మార్కాపూడి మహేష్, నాతర్ల దిలీప్, కొండ్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెంకీర్యాలలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

## -ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎరకలి సుధాకర్ గౌడ్,బొక్క జైపాల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 24)
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,పార్టీ సీనియర్ నాయకులు పిట్టల అశోక్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం రామ్ కుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మాజీ ఉపసర్పంచ్ కొండూరు వెంకటేష్ గౌడ్,నాయకులు వాకిటి బస్వా రెడ్డి,గోడల బాలరాజు,టంగుటూరిగణేష్,బసవయ్య,కాటంగౌడ్,బిఆర్ ఎస్పార్టీకార్యకర్తలు,గ్రామప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలకు కృషి చేద్దాం..డాక్టర్ వివేక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 24
మహబూబాబాద్ జిల్లా భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (డి ఎస్ ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన మేధావి డాక్టర్ వివేక్ హాజరయ్యారు. పట్టణంలోని వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది.అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ,
"భగత్ సింగ్ జీవిత త్యాగం కేవలం ఒక చరిత్ర పాఠంగా మారిపోకూడదు.అది ప్రస్తుత యువతకు మార్గదర్శనంగా తీసుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇలియాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 24)
జనసముద్రం న్యూస్ భువనగిరి:–
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు సామాజిక వేత్త,యువ నాయకులు మొహమ్మద్ ఇలియాజ్ సహకారంతో భువనగిరి పట్టణంలో తారక రామ్ నగర్ లో మహమ్మద్ మునీర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసేందుకు సహకరించిన మహమ్మద్ ఇలియాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తారకరామా నగర్ మైనార్టీ సోదరులు.వారు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు డాక్టర్ వివేక్ ఇఫ్తార్ విందు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 24
మహబూబాబాద్ పట్టణ పరిధిలో పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసేఇఫ్తార్విందులుఆత్మీయ ఆప్యాయతలు.. .మతసామరస్యానికి ప్రతీక అని బహుజన మేధావి డాక్టర్ వివేక్ అన్నారు.
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉమర్ ఫారుఖ్ మజీద్ లో ముస్లిం సోదరులకు డాక్టర్ వివేక్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో ఖురాన్ పఠిస్తూ సేవా కార్యక్రమాలతో గడుపుతారన్నారు. రంజాన్ పండుగ ముస్లిం కుటుంబాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆ అల్లా ను వేడుకొంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించానన్నారు.ఈ విందు లో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణకు సర్కార్ ప్రోత్సాహం

జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 24:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా యాంత్రికరణ పరికరాలు అందజేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు భీమారం వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు, వ్యవసాయంత్రీకరణ పథకానికి, ఎస్సీ, ఎస్టి, జనరల్, సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ కాలను అందజేయనున్నట్టు, ఒక లక్ష రూపాయల లోపు లబ్ది పొందే రైతులు కనీసం ఒక ఎకరా భూమి కలిగి ఉండాలని, లక్ష లేదా అంతకన్నా ఎక్కువ లబ్ది పొందే రైతులు కచ్చితంగా ఎకరం భూమి కలిగి ఉండాలని, ట్రాక్టర్, డ్రోన్, వంటి పరికరాలు కావలసిన రైతులకు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలని, వచ్చిన దరఖాస్తులను మండల స్థాయిలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది ఇట్టి కమిటీలో మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఉంటారని తెలిపారు

# షే. టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ సందర్శించిన

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 24
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ షే.టీమ్స్ కార్యాలయం మరియు మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి పనితీరును సమీక్షించారు.
ఈ సందర్భంగా మహిళా భద్రత, హక్కుల పరిరక్షణ, హింసావివరాలు, కేసుల ప్రగతి మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, "మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టేందుకు షే టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. బాధితులకు తక్షణ సహాయం అందించి, న్యాయం కల్పించేందుకు నిరంతరం పని చేస్తుంది అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేసి, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకోవాలి" అని తెలిపారు.
షే. టీమ్స్ పనితీరు సమీక్ష
మహిళల భద్రత కోసం షే టీమ్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్షించారు.
కాలేజీలు, కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేసుల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.
ఇవి టెస్టింగ్ సైబర్ నేరాలు, హారస్‌మెంట్‌పై ఆపరేషన్ల గురించి ఆర్ఎస్ఐ సునందా ను వివరాలు అడిగి తెలుసుకున్నారు
మహిళల భద్రతకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు,
మహిళా పోలీస్ స్టేషన్ సందర్శన
ఎస్పీ మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, నేర నివేదికలు, పెండింగ్ కేసులు, బాధితులకు అందిస్తున్న సహాయం, కౌన్సెలింగ్ సేవలు, స్టేషన్‌లో మహిళా సిబ్బంది సంఖ్య గురించి సమీక్షించారు.
బాధిత మహిళలతో మాట్లాడి, వారికి పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి అందించాల్సిన సహాయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.
ఆదేశాలు & సూచనలు
మహిళలకుఅత్యవసరసేవలువేగంగాఅందించేందు కు 24/7 మానిటరింగ్ చేయాలి
మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్పందనా వ్యవస్థను మరింత మెరుగుపరచాలి
పి ఓ సి ఎస్ ఓ గృహహింస, వేధింపుల కేసుల్లో బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలి
మహిళలపై నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలనువిస్తృతంగానిర్వహించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీఐ సరవయ్య, ఎస్.ఐ దీపిక, షే. టీమ్స్ఆర్ఎస్ఐ సునందా, ఎస్.ఐ ఆనందం,సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 24)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో లక్ష్మి నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# కాశీ వరకు పాదయాత్రగా వెళ్తున్న దివ్యాంగుడికి ఆర్థిక సాయం

## అందజేసిన జే కృష్ణ ఎస్.కె గ్రూప్ ఎండి



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 24.
దివ్యాంగుడు ఎందులోన తక్కువ కాదని దాదాపుగా18000 కిలోమీటర్ల పాదయాత్రకు శ్రీకారం చుట్టారు ఈ వ్యక్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కు చెందిన దివ్యంగుడు కాశీ కు పాదయాత్ర ఆదిలాబాద్ఇంద్రవెల్లి మండలం ముత్తున్నూర్ మీదుగా కాలినడకన వెళ్తున్న దివ్యాంగుడు రామ్ సత్యం నాయుడు కు జే కృష్ణ ఎస్.కె గ్రూప్ ఎండి పలకరించి అతనికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నీకు ఏ సహాయం కావాలన్నా చరవాణి ద్వారా సంప్రదించండి అని అన్నారు.


# గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడుకుందాం

## -కొమ్మిడి మహిపాల్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 24)
జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ప్రజల ఆరాధ్య దైవం గట్టు మైసమ్మ అమ్మవారి ఆలయ భూమిని,ఆలయ ప్రాంగణం సింగరాయి గుండ్లలను కొందరు(కాకతీయబిల్డర్స్)తొలగించారని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి, దేవాదాయ శాఖ కమిషనర్ తెలంగాణ హనుమంతరావుకి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొమ్మిడి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గట్టు మైసమ్మ వద్దగల గుండ్లను కూడా ప్రమాద స్థాయికి చేరుకున్నాయని.భారీ పేలుడు ప్రభావం రాత్రింబవలు భక్తులకు ఇబ్బందిగా మారుతుందని,ఆలయ ప్రతిష్టను భంగం కలిగించేలా నిర్వహిస్తున్నారని మరియు ఆలయా పరిసరాల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆలయ ప్రతిష్టను,ఆలయ భూమిని సంరక్షించి కబ్జాదారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కొన్నే మాధవి,మమత శర్మ,నాయకులు గార్లపాటి భాను ప్రకాష్ రెడ్డి,యువ మోర్చా నాయకులు అనిల్ గౌడ్,పవన్ సింగ్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సోమవారం, మార్చి 24:
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క సహకారంతో వివిధ కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న చెన్నకేసి ఎంకమ్మ కు 25వేల రూపాయల చెక్కును ఆలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, సొసైటీ డైరెక్టర్ తోటకూర వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, మంద రామారావు, మల్లాది లింగయ్య, వేల్పుల రమేష్, సామాజిక కార్యకర్త, మరీదు బరకయ్య, షేక్ నాగుల్ మీరా, తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పందుల యాకయ్య దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్

## అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 24
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, మండలం కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం చైతన్య నగర్ కాలనీకి చెందిన పందుల యాకయ్య అకాల మరణం చెందగా సోమవారం యాకయ్య దశదినకర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యాన్ని అందజేసి అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని వారికి మనోధైర్యాన్ని కల్పించారు..
ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,కీర్తి సుధాకర్, కొమ్ము వెంకన్న,కొమ్ము రాహుల్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్,బిర్రు సాంబయ్య,పందుల సారయ్య,పెండెల లక్ష్మణ్,సునీల్, పెండెల రవి,ప్రకాష్, నిఖిల్,కళ్యాణ్,దిలీప్, భరత్,శశి, మధు, సంతోష్,సారయ్య, ఏసుమని,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి


## ఐటీడీప ఏవో దామోదర స్వామి



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మర్చి 24,
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏఓ అధికారి దామోదర స్వామి అధికారులను సూచించారు . సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను అయన స్వీకరించారు. ఉట్నూర్ మండలం వెనునగర్ గ్రామానికి చెందిన రాజేష్ తనకి విద్యుత్ సౌకర్యం కలిపించామని, గుడిహత్నూర్ మండలం టాకీగూడ గ్రామానికి చెందిన చంద్రబాన్ తనకి బోరుబావి మంజూరు చేయించాలని,నార్నూర్ మండలం తడిహత్నూర్ గ్రామానికి చెందిన శ్రద్ధ తమా గ్రామానికి అంగన్వాడీ సెంటర్ మంజూరు కల్పించామని కోరారు. పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఎపిఓ ఏపీజీ మెస్రం మనోహర్ ,ఈ ఈ తనజీ, పి హెచ్ ఓ సందీప్ కుమార్, మేనేజర్ శ్యామల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూషణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యం గూర్చి

## కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనుల వల్ల వ్యాపారస్తులు, స్థానిక ప్రయాణీకులు, విద్యార్థులు పడుతున్న తీవ్ర ఇబ్బందుల పట్ల చొప్పదండి బీఆర్ఎస్ నాయకుడు మావురపుమహేష్కలెక్టరేట్ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ..
పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులు 16 నెలలుగానిలిపివేయడంతోవ్యాపారస్తులు, ప్రయాణీకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల ఎదురుకుంటున్నారని అన్నారు. రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ నిర్మించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణీకులు ప్రమాదాల భారిన పడుతున్నారని, రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో దుమ్ము ధూళితో వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, పట్టణ రోడ్డు అంతా గుంతల మాయం అయిందని అన్నారు. ఈ సమస్యపట్ల జిల్లా పాలనాధికారితో మాట్లాడి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

# శిక్షణ పొందితే... సీటు గ్యారంటీ

**- సైనిక్, నవోదయ, పాలిటెక్నిక్, గురుకులం శిక్షణకు... కేరాఫ్ అడ్రస్ 'బ్రిలియంట్'**
**- విద్యార్థుల భవిష్యతు బాటలు వేస్తున్న 'బిఎస్ఆర్'**



జనసముద్రం న్యూస్ భద్రాచలం, మార్చి 24: ప్రస్తుత సమాజంలో వారికున్న పలు వ్యాపారాలలో ఒకటిగా పాఠశాల నిర్వహణను చేపడుతున్నారు. తమ పాఠశాలలో చేరిన విద్యార్థికి చదువుపై ఎంత మేరపట్టుఉం.ఏంవచ్చు.ఏం రాదు అని విశ్లేషించాలి. విద్యార్థిని గమనించి, విద్యార్థి ఏ సబెక్టులో రాణిస్తున్నాడు, ఏ సబ్జెక్టుపై వెనుకబడి ఉన్నాడని గమనించి విద్యార్థి వెనుకబడి ఉన్న సబ్జెక్టులను కూడా అతనికి అర్థమయ్యే రీతిలో చెప్పి, చదువుతో పాటు జీవితంలో కూడా విజయం సాధించేలా, అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలి ప్రథమ కర్తవ్యం. ఇలాంటి కోవకే వస్తారు బూర్గంపహాడ్ మండలంలోని సారపాక 'బ్రిలియంట్' పాఠశాల నిర్వహకులు 'బిఎస్ఆర్, కేవలం పాఠశాల తప్ప మరే వ్యాపకం లేని బిఎన్ఆర్ పాఠశాలే ప్రపంచంగా, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుని ఏజన్సీ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాలయాలలో భాగస్వామ్యం చేస్తున్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి వారికి తగిన తర్ఫీదునిచ్చి వారి ఉన్నత భవిష్యత్కు బాటలు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి కూడా పలువురు తల్లిదండ్రులు బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల బ్రిలియంట్ విద్యాలయానికి నవోదయ, సైనిక్, పాలిటెక్నిక్, గురుకులంలలో సీట్లు పొందేందుకు శిక్షణకై పంపిస్తారంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నవోదయలో సీటు పొందాలంటే సారపాకలోని బ్రిలియంట్లో శిక్షణ పొందాలనేంతగా ఈ ప్రాంతంలో పేరు గడించారు బిఎన్ఆర్. విద్యార్థుల పట్ల చూపిస్తున్న అంకిత భావం, ఆధరణతోనే ఇది సాధ్యమని చెప్పవచ్చు. సారపాక 'బ్రిలియంట్'లో శిక్షణ పొంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని పలు ఉన్నత విద్యాలయాలలో సీటు సంపాదించి ఉన్నత చదువులు చదువుతున్న, చదివిన, ఉన్నత స్థితిలో స్థిరపడిన వారెందరో ఉన్నారు. వారందరి ఆధరాభిమానాలతోనే రోజు రోజుకు బ్రిలియంట్లో శిక్షణ పొందే వారి సంఖ్య పెరుగుతుందని చెప్పవచ్చు. అలాగే 10వ తరగతి వరకు విద్యాదబోధన సాగిస్తున్న బ్రిలియంట్ ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షలలో కూడా ఉత్తమ ర్యాంక్లు సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఏజన్సీ ప్రాంత విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బిఎన్ఆర్ పాఠశాల నిర్వహణతో పాటు నవోదయ, సైనిక్, పాలిటెక్నిక్, గురుకులం పరీక్షలకు శిక్షణ ఇస్తూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని పలువురు తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

**-ఎస్సీ వర్గీకరణ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైంది**
**-విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నమేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**






మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.24)
జనసముద్రం న్యూస్
తూంకుంత మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ వరకు ఉమ్మడి శామీర్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని మహనీయుల విగ్రహాలతో పాటు ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లినర్సింహులుయాదవ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్,భీమిడి జైపాల్ రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి,శామీర్పేట్ మండల అధ్యక్షులు వైస్ గౌడ్,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీశ్రీనివాస్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు,మాజీసర్పంచులు,మాజీఎంపీటీసీలు,మాజీవార్డ్ మెంబర్లు,యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ. మధుబాబు.



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సోమవారం, మార్చి 24 :
మండల కేంద్రం లో సినిమాహాల్ సెంటర్ లో బోనకల్ గ్రామానికి చెందిననందమూరి సత్యనారాయణ, గుడిమళ్ళ కళ్యాణ్ లచే సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను బోనకల్ ఎస్. ఐ కడగండ్ల మధు బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారి వ్యాపారం లాభాసాటిగా నడవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో చావా వెంకటేశ్వరరావు, రావుట్ల సత్యనారాయణ, సాధినేని హనుమంత రావు,గాలిదుర్గారావు,పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాపారావు, తదితరులు పాల్గొని యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీల శ్రీనివాస్ అధ్వారంలో తాజ్పూర్ లో ఇఫ్తార్ విందు





జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
ముస్లిం ప్రజలందరూ అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా ఈ రోజు మన తాజ్పూర్ గ్రామ ముద్దు బిడ్డ బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులతో ఈరోజు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా తజ్పూర్ ముస్లిం ప్రజలందరు శ్రీన్న జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను అన్నింటిని దైర్యంగా ఎదుర్కొనే శక్తి ని, వివేకాన్ని ఇవ్వాలి అని, చేపట్టినా అన్ని పనులల్లో విజయాలు సాధించాలి అని అలానే ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సహాయం చేసే శక్తి మీకు ఇవ్వాలి అల్లా కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
యాదాద్రి జిల్లా భువనగిరి మండలం నమత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్న చైర్మన్ రావి సురేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం నేడు స్వామివారి సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా దేవాదాయ శాఖా ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ చైర్మన్ మరియు కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పూర్ణగిరి దేవస్థానానికి చైర్మన్ గా ఎన్నికవడం, స్వామి వారి సన్నిధిలో ప్రమాణస్వీకారం చెయ్యడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత కాలంలోనే ఆలయ అభివృద్ధికోసం కృషి చేసాం అని ఇప్పుడు చైర్మన్ పదవి వచ్చిన తరువాత బాధ్యత పెరగడంతో కమిటీ సభ్యులతో,ధర్మకర్తలతోసమన్వయం ఏర్పర్చుకుంటూ ఆలయాన్నిఅభివృద్ధి చేస్తాం అన్నారు. అంతేకాకుండా దేవాలయం అంటేనే జ్ఞానం, ప్రశాంతత, ధ్యానం, మనలో సానుకూల ఆలోచనలు నింపే ప్రదేశం అని అటువంటి ప్రదేశాలను మనం కాపాడుకుంటూ, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సనాతన ధర్మం కాపాడుకోవడంలో మనము పాలుపంచుకోవాలన్నారు. పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధిలో దాతల సహాయం మరువలేనిదని వారు ఈ సందర్భంగా తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా దేవాదాయ శాఖా ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి మరియు ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి, ప్రధానార్చకులు జ్యోషి పవన్ కుమార్ శర్మ, ఆలయ ధర్మకర్తలు పబ్బతి ఉప్పలయ్య, సురపంగ పద్మ నర్సింహా, ఎల్లంల జంగయ్య యాదవ్, బత్తిని సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడా మేలుకో అవగాహనే అసలైన అస్త్రం

**- ప్రజల న్యాయం కోసం తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండగా ఉంటుంది**
**- జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ సుంకరబోయిన**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 24
మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం వినియోగదారుల అవగాహన సదస్సు ఈరోజు పానని హైస్కూల్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...... వినియోగదారుని పై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల వినియోగదారుడు అప్రమతంగా ఉండాలని, ఏ విధమైన మోసం జరిగినా వారికి తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండగా ఉండి వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతామని, వినియోగదారుడు ఏ వస్తు కొన్న తప్పనిసరిగా దానికి సంబంధించిన రసీదు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువునైనా విక్రయించినచో వాటికి సంబంధించిన వివరాలను కన్స్యూమర్ ఫోరందృష్టికితీసుకురావాలని తెలియజేశారు. వినియోగదారుల అవగాహన సదస్సు ప్రతి మండలలోను, గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా టీమ్ కృష్ణయ్య, మంగు నాయక్, అమృత, వెంకన్న, రాజ్ కుమార్, ఉప్పలయ్య, కృష్ణమూర్తి, లింగయ్య, మల్లేష్ రమేష్ ఈరు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 24: మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబిడైరెక్టర్మేకలమల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారి దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, బానోత్ కస్తూరిబాయి మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, సామినేని మోహన్ రావు బాదావత్ నాగరాజు బత్తుల వీరబాబు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు చింటూ దండగల దేవేంద్ర, కొమ్మి నేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు మరియు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్టు కార్మికుడికి చేయూత.




జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 24: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న గడ్డం శివ సాయికి. జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ లో క్రికెట్ క్రీడాకారునిగా ప్రత్యేక గుర్తింపు ఉంది జనవరి నెల 31 వ తారీఖున రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో, ప్రమాదం గురించి తెలియగానే క్రికెట్ చీఫ్ కోఆర్డినేటర్ పంతులు నాయక్ (డీజీఎం), పివి బ్రహ్మం (డీజీఎం) పులి సురేష్ (సేఫ్టీ ఆఫీసర్) ప్రత్యేక చొరవ తీసుకొని అధికారుల, కార్మికుల సహకారంతో 66 వేల రూపాయల విలువగల చెక్కును, సోమవారం రోజున బాధితునికి జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ ఇంచార్జ్ ఈడి కే శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు,పవర్ప్లాంట్ఇన్చార్జి( ఈ డి )కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ వ్యక్తి జీవితంలోనైనా ప్రమాదం అనేది వ్యక్తికి ఆ కుటుంబానికి చాలా బాధ కలిగించే విషయమని, మనము తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తల వల్ల రాబోయే ప్రమాదాన్ని అరికట్టవచ్చునని తెలిపారు, పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనం పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఉద్యోగులను కోరారు, సహాయం చేయడంలో సింగరేణి పవర్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు ముందుంటారని, జమ చేసిన నగదుతో బాధితులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ డి పంతులా నాయక్ (డీజీఎం) గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, డీజీఎం బ్రహ్మం,( సేఫ్టీ ఆఫీసర్) పులి సురేష్ పాల్గొన్నారు

# డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి శిక్ష



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గుంటి బస్వయ్య తన ఇంటి ముందు గల గొర్రెల దొడ్డిలో గొర్రెలను విడవడానికి వెళుతుండగా వారి ఇంటి పక్కనే ఉండే నిందితుడు రాసాల రాజమల్లు రాజమల్లయ్య ఎదురుగా వచ్చి గొర్రెలను ఎన్ని సార్లు నా ఇంటి ముందు నుండి తీసుకొని పోవద్దని చెప్పిన వినకుండా ఉంటావా అని బస్వయ్యతో గొడవ పెట్టుకొని అక్కడే ఉన్న ఒక పారతో బస్వయ్య తల మీద బలంగా కొట్టాడు. అడ్డు వచ్చిన బస్వయ్య భార్య తిరుపతమ్మ తల మీద కూడా కొట్టాడు. బస్వయ్య అక్కడికక్కడే చనిపోగా, తిరుపతమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 13.10.2023న మరణించింది. బస్వయ్య అల్లుడు గంగనమోని శ్రీను పిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేసి అప్పటి సిఐ బి.సత్య నారాయణ నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు. ఈరోజు భువనగిరి జిల్లా న్యాయమూర్తి జయరాజు తుది తీర్పు ని ఇచ్చారు. నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 20 వేల జరిమానా విధించారు. ఈ కేసు తీర్పునకు కృషి చేసిన పిపి శ్రీనివాస్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ పి. నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ యస్.నారాయణ రెడ్డి, లైజన్ ఆఫీసర్ యం. శ్రీనివాస్ రావు, యస్. హెచ్.ఓ వి. సంతోష్ కుమార్ ని రాచకొండ సిపి జి. సుధీర్ బాబు అభినందించారు.

# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న త్రిపుర హైకోర్టు జడ్జి అమర్నాథ్..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
శ్రీ స్వామి వారిని టి.అమర్నాథ్ గౌడ్ త్రిపుర హైకోర్టు జడ్జికుటుంబసభ్యులతోకలిసిశ్రీ స్వామి దర్శించుకున్నారు. వారికి కార్యనిర్వాహణాధికారి శ్రీ భాస్కర్ రావు గారి ఆధ్వర్యములో దర్శన ఏర్పాట్లు గావింపబడినవి, దర్శనానంతరమువేదాశీర్వచనంప్రసాదముఅందజేయబడినది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136